క్లుప్తంగా

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిరువూరు: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27నుంచి తమ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తిరువూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుశీలరావు తెలిపారు. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన విద్యార్థులు డేటా ఎంట్రీ, ప్యాకింగ్ స్పెషలిస్ట్ కోర్సుల్లో మూడు నెలల ఉచిత శిక్షణకు అర్హులని తెలిపారు. ఒక బ్యాచ్‌లో 30 మందికి అవకాశం కల్పిస్తామని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు 6301534435, 9502372547లో సంప్రదించాలని సూచించారు.

సెంట్రల్ బ్యాంక్ సేవలపై బుర్రకథ ప్రచారం

దుందిరాలపాడు(గంపలగూడెం): నాబార్డ్ సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహనలో భాగంగా సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలపై గంపలగూడెం మండలం దుందిరాలపాడులో బుధవారం బుర్రకథ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ రాంబాబు, సీఈఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీ భవనం పరిశీలన

లబ్బీపేట(విజయవాడతూర్పు): కొండపల్లిలో ముత్యాలమ్మ చెరువు ప్రాంతంలో సుమారు రూ. కోటి వ్యయంతో నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని బుధవారం ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని పరిశీలించారు. ఆ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం కావడంతో ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యాధికారి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌హెచ్‌ఎం డీపీఎం డాక్టర్ నవీన్, డీపీఓ మహేశ్వరరావు, ఆ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీల వితరణ

తిరువూరు: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయానికి తిరువూరు వేంకటాచలస్వామి దేవస్థాన పాలకవర్గ చైర్మన్ అనుమోలు ముత్తారావు కుర్చీలు వితరణ ఇచ్చారు. పాఠకులకు సరిపడా కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నారని గ్రంథాలయాధికారి పద్మావతి ఇటీవల జరిగిన వారోత్సవాల్లో దాతల సహకారం కోరిన నేపథ్యంలో ముత్తారావు 14 కుర్చీలను వితరణ ఇచ్చారు. ఆయనకు పద్మావతి, పాఠకులు కృతజ్ఞతలు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నూజివీడు: త్వరలోనే మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున కొనుగోలు చేసేటప్పుడు రైతుభరోసా కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ధాన్యం కొనుగోలు చేయాలని ఏడీఏ జీ విద్యాసాగర్ పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండలంలోని రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు ఒకరోజు శిక్షణ తరగతి నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ ప్రభుత్వం కామన్ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,183, ఏ గ్రేడ్ రకానికి రూ.2,203 చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ టెక్నికల్ అసిస్టెంట్ బ్యూలా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఓ చాముండేశ్వరి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాయని ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని పలు మండల కేంద్రాలు, పంచాయతీల్లో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్', పల్లెకు పోదాం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు.


నూజివీడులో సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


కొత్త ఈదరలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


గంపలగూడెం మండలం గోసవీడులో డీస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన నాయకులు

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): కొటికలపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకుపోదాం కార్యక్రమం బుధవారం జరిగింది. సర్పంచ్ రెంటపల్లి నాగరాజు, వైస్ ఎంపీపీ బండి నాగమణి మళ్లీ రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు అవసరమో ప్రజలకు వివరించారు. గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.24.49 కోట్లతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించి పల్లెనిద్ర చేశారు. సచివాలయాల మండల కన్వీనర్లు సాంబశివరావు, వెంకటేష్ పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి కృషి

తిరువూరు: సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి అన్నారు. స్థానిక ఒకటో వార్డు సచివాలయంలో ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి వార్డులో నాలుగేళ్లలో రూ.8 కోట్లకు పైగా సంక్షేమ నిధులను ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో జమచేసిందని కస్తూరిబాయి తెలిపారు. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్ నిర్మల, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు నాగేశ్వరరావు, రవి, సురేష్, అజీజ్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

గోసవీడు(గంపలగూడెం): పేదల పక్షపాతి అయిన జగన్ వారి అభివృద్ధి కోసం నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేశారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. గంపలగూడెం మండలం గోసవీడులో బుధవారం రాత్రి నిర్వహించిన పల్లెకుపోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన డీస్‌ప్లే బోర్డును సచివాలయం వద్ద సర్పంచ్ ప్రశాంత్ ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, నాయకులు కృష్ణారెడ్డి, టి.శ్రీధర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలుచేసి సంక్షేమ విప్లవాన్ని సృష్టించారని జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు అన్నారు. కొత్త ఈదర సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. సీతారామపురం సర్పంచి అత్తిమురళి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నరసింహారావు, జిల్లా కార్యదర్శి హరిబాబు పాల్గొన్నారు.

నూజివీడులో..

నూజివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని ఎంపీపీ ఆరేపల్లి శిరీష అన్నారు. గ్రామంలోని సచివాలయం-1 వద్ద బుధవారం పల్లెకుపోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా సంక్షేమ పథకాల వల్ల నాలుగున్నరేళ్లలో కలిగిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పోలిమెట్ల శివ పాల్గొన్నారు

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని కొత్తగూడెంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జగన్‌మోహనరావు, మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే అభ్యున్నతి

నూజివీడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజల అభ్యున్నతి సాధ్యమని నూజివీడు మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని 11, 12 వార్డులకు సంబంధించి 6వ సచివాలయం వద్ద బుధవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయం వద్ద నాలుగున్నరేళ్లలో ప్రజలకు కలిగిన లబ్ధిని తెలిపే బోర్డును ప్రజాప్రతినిధులు, నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ గాదిరెడ్డి శ్రీలత, సచివాలయాల కన్వీనర్ పిళ్లా చరణ్, వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏ.కొండూరులో..

ఏ.కొండూరు: మండలంలోని మాధవరం గ్రామంలో బుధవారం పల్లెకుపోదాం, ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని జెడ్పీటీసీ భూక్య గనియా ప్రారంభించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ వెంకటసీతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అనూష, వైఎస్సార్ సీపీ నాయకులు సతీష్, కాలసాని చెన్నారావు, వైకుంఠరావు, మహేష్, వెంకట్, సర్పంచ్‌లు బ్రహ్మానందరెడ్డి, సీతయ్య పాల్గొన్నారు.

కలగరలో..

కలగర (విస్సన్నపేట): విస్సన్నపేట మండలం కలగర సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఎంపీడీఓ వెంకటరమణ, మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు పుల్లమ్మ, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

చెవుటూరులో..

జి.కొండూరు: మండలంలోని చెవుటూరు సచివాలయ పరిధిలో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. సచివాలయ పరిధిలో పంపిణీ చేసిన సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును నాయకులు ప్రారంభించారు. ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ బ్రహ్మయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ లీలాశ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీదేవి, వైస్ ఎంపీపీ సుబ్బారావు పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజానాయన అన్నారు. చింతలవల్లిలో బుధవారం నిర్వహించిన ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల డిజిటల్ బోరును ఆవిష్కరించారు. సర్పంచ్ సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వరావు, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఏ.కొండూరు మండలం మాధవరంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


విస్సన్నపేట మండలం కలగరలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


జి.కొండూరు మండలం చెవుటూరులో డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న నాయకులు


ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడిలో పల్లెకుపోదాం కార్యక్రమంలో నాయకులు


ముసునూరు మండలం చింతలవల్లిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

వరిని సోమరిపోతు పైరు అని వ్యాఖ్యానించిన ఉమా

ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్

రంగాపురం(రెడ్డిగూడెం): వరిని సోమరిపోతు పైరు అని వ్యాఖ్యానించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నీళ్లు లేకున్నా.. వరి సాగుకు నీళ్లు ఇవ్వాలని కోరడం విడ్డూరంగా ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలం రంగాపురంలో రూ. 21.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనం, రూ. 20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవినేని ఉమామహేశ్వరరావు అన్ని తెలిసీ కావాలని మాట్లాడుతున్నాడన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులను ఎన్నో అవస్థలకు గురి చేశాడని విమర్శించారు. మంత్రిగా ఉన్నపుడు వరి పంటకు నీరు ఇవ్వలేమని నేరుగా ప్రకటించిన సన్నాసి దేవినేని ఉమాకు ఆ మాటలు గుర్తు లేవా అని ప్రశ్నించారు. కమిషన్ల సంస్కృతి ఎవరిదో రైతులందరికీ తెలుసన్నారు. పొరపాట్లు, సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం.. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ప్రతిపక్ష నాయకుల బాధ్యత అని, అయితే వాటిన్నింటిని వదిలేసి కావాలని కడుపులో విషం నింపుకుని విషం కక్కుతూ ఉమా విమర్శలు చేస్తున్నాడన్నారు. మనిషి రూపంలో ఉన్న మృగం దేవినేని ఉమా అని పేర్కొన్నారు.

రంగాపురం అభివృద్ధికి రూ. 60 లక్షలు

రంగాపురం గ్రామ అభివృద్ధికి రూ. 60 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ ప్రకటించారు. నాయకులందరూ సమన్వయంతో ఈ నిధులను ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందు సద్వినియోగం చేయాలని సూచించారు. ఆ పనులు కూడా నెల వ్యవధిలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. రంగాపురంలో ప్రజలకు సంక్షేమ పథకాల నిమిత్తం రూ. 39 కోట్లు ఇప్పటి వరకు చెల్లించినట్లు తెలిపారు. దేవినేని ఉమా అనే సన్నాసిని దమ్ముంటే ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలకు ఎం చేశాడో బహిరంగంగా చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొలగాని తిరుపతిరావు, మండల సచివాలయ కన్వీనర్ భరత్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ సలహా కమిటీ మండల చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, రెడ్డిగూడెం, రంగాపురం సర్పంచ్‌లు మల్లాది రాణీ పాల్గొన్నారు.


రంగాపురంలో వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వసంత

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11 కేవీ శ్రీనివాసనగర్ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో గురువారం రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం ఎనిమిది నుంచి 10 గంటల వరకు శ్రీనివాసనగర్, కోయపేట, సిద్ధార్థనగర్ ఏరియా వరకు ఆయా సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక



మునుకుళ్ల(తిరువూరురూరల్): మండలంలోని మునుకుళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిరికొండ కీర్తి పాఠశాల క్రీడల్లో రాష్ట్రస్థాయిలో గెలుపొంది, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వీరభద్రరావు తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో కబడ్డీ పోటీల్లో తమ పాఠశాల నుంచి హాజరైన కీర్తి జాతీయ స్థాయికి ఎంపికైనందుకు అభినందించారు.

ఉమా.. వ్యక్తిగత విమర్శలు మానుకో

ఎమ్మెల్యే వెంకట కృష్ణప్రసాద్

మైలవరం: వ్యక్తిగత విమర్శలు మానుకుని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మాజీ మంత్రి దేవినేని ఉమాను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వసంత మాట్లాడారు. మైలవరంలో ఓటమిని తట్టుకోలేక ఉమా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడన్నారు. నందిగామ మండలం ఐతవరంలో తన సొంత మనిషి గణేష్ అనే వ్యక్తి మునేరు నీటిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందితే తమ కుటుంబ సభ్యులంతా బాధపడ్డామన్నారు. దానిని ఉమా రాజకీయం కోసం వాడుకుంటున్నాడన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కోటి ఇటుకలు పథకం పెట్టి పేదలకు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఉచితంగా ఇటుకలు ఇచ్చామని, దీనిపై చెడు ప్రచారం చేయడం హేయమైన చర్య అన్నారు. వీటీపీఎస్ బూడిదను కేంద్ర ప్రభుత్వం విధి విధానాల మేరకు బ్రిక్స్, సిమెంట్ కంపెనీలకు, జాతీయ రహదారుల అభివృద్ధికి తరలిస్తున్నారని, లోకల్ ట్రాన్స్‌పోర్టర్ కోయ వెంకట్రావు అనే వ్యక్తి తనవద్దకు వచ్చి వారికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని వీటీపీఎస్ వారిని కోరానన్నారు. దీన్ని కూడా తనకు ఆపాదించి దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు. సొంత అన్న మృతి చెందితే ఆయన స్థానంలో ఎమ్మెల్యేగా గెలిచి, అన్న పిల్లలు ఏనాడూ పట్టించుకోని ఉమా తనను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మైలవరం: ప్రతి ఒక్కరూ దంత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్.నరేష్ తెలిపారు. మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తోలుకోడు, పుల్లూరు–1,2 గ్రామ సచివాలయాలు, మైలవరం–5 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు బుధవారం దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. చంద్రాల పీహెచ్‌సీ వైద్యురాలు ఇందిరా ప్రియాంక, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

■ స్పందన అర్జీలపై సబ్‌కలెక్టర్ విచారణ

ఆగిరిపల్లి: మండలంలోని అడవినెక్కలంలో బుధవారం సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పర్యటించి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై విచారణ చేపట్టారు. ఆర్ఎస్ నంబర్ 278లో తోటకూర భారతి అనే మహిళకు పక్కా రికార్డు ఉన్నప్పటికీ ఎకరం భూమి డొంక పోరంబోకు భూమిగా నమోదైంది. ఈ నేపథ్యంలో తన భూమిని పట్టా భూమిగా వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్చాలని భారతి స్పందన కార్యక్రమంలో అర్జీ పెట్టుకుంది. దీని విచారణ నిమిత్తం సబ్ కలెక్టర్ విచ్చేశారు. అదే గ్రామంలో ఎన్టీఆర్‌ఎఫ్ రోడ్డులో ఉన్న ఆర్ఎస్ నంబర్ 517లో శ్రీనివాస్ అనే వ్యక్తి తన భూమి విలువను సరిచేయాలని అర్జీ పెట్టుకోగా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్‌కి తగిన ఆదేశాలు జారీ చేశారు. డీఐఓ ఎస్.వరహాలరాజు, మండల సర్వేయర్ గంగరాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

■ నేడు కులగణనపై శిక్షణ

ఆగిరిపల్లి: కులగణన, వికసిత్ భారత్ కార్యక్రమాలపై గురువారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ తరగతి, సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్‌రావు తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, సెక్రటరీలు, వలంటీర్లు హాజరుకావాలని పేర్కొన్నారు.

■ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

చాట్రాయి: మండలంలోని పోలవరం హైస్కూల్ పూర్వపు విద్యార్థి గంగుల సతీష్ తాను చదువుకున్న పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ సభ్యత్వ నమోదు

ఏ.కొండూరు: మండలంలోని కంభంపాడు, చీమలపాడు, కోడూరు, రామచంద్రాపురం, ఏ.కొండూరు, పోలిశెట్టిపాడు, కేజీబీవీ పాఠశాలల్లో డీపీఆర్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. డీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బి. జమలయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

■ మొక్కలు నాటిన సాయిభక్తులు

కోకిలంపాడు(తిరువూరురూరల్): మండలంలోని కోకిలంపాడులో సత్యసాయిబాబా జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం తిరువూరు సత్యసాయి సేవా సమితి సభ్యులు మొక్కలు నాటారు. ప్రేమ తరువు కార్యక్రమంలో గ్రామంలోని రైతుల పొలాల్లో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కొబ్బరి, మామిడి మొక్కలు నాటారు. సత్యసాయి సేవాసమితి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్యాం ప్రసాద్, తిరువూరు సేవాసమితి కన్వీనర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

■ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చాట్రాయి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు దామెర ప్రసాదుబాబు తెలిపారు. మండలంలోని చాట్రాయి రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. తహసీల్దార్ విశ్వనాథరావు, వ్యవసాయాధికారి బి.శివశంకర్ పాల్గొన్నారు.

■ తప్పుల లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

నూజివీడు: ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్ల వివరాలను తొలగిస్తామని సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో బుధవారం రాజకీయపార్టీల ప్రతినిధులు, బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాల్లో తప్పొప్పులను సరిచేసే ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ల జాబితా సవరణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, దీనిని ఓటర్లు, రాజకీయపార్టీల నాయకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఎల్‌ఓలను ప్రతి ఇంటికి పంపి ఓటర్ల జాబితాలను మరోసారి తనిఖీ చేయిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు పగడాల సత్యనారాయణ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, జనసేన నాయకుడు ముత్యాల కామేష్ తదితరులు ఓటర్ల జాబితాలో ఇంకా చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలన్నారు.

■ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

మైలవరం: విద్యా రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ 43వ మండల మహాసభ మైలవరం గాంధీ గ్రంథాలయంలో బుధవారం జరిగింది. ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. 23 మంది విద్యార్థులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షుడిగా వి.అజయ్ కుమార్, కార్యదర్శిగా చరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

■ కుట్టు శిక్షణ కేంద్రంప్రారంభం

జి.కొండూరు: స్థానిక కమ్యూనిటీ హాల్లో జనశిక్షణ సంస్థాన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక చొరవతో జిల్లా పరిషత్ స్త్రీ సంక్షేమ నిధులతో ఈ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ ముగిసిన తర్వాత శిక్షణ పొందిన మహిళలకు 50 శాతం రాయితీతో కుట్టుమిషన్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అనురాధ, జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ పూర్ణిమ పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు శిక్షణ కేంద్రం దోహదపడుతుందని కొత్తగూడెం సర్పంచ్ చల్లగుళ్ల వెంకటేశ్వరావు తెలిపారు. గ్రామంలో తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.